కథ



# సుఖం-దుఃఖం

'వియోగి'

(గత సంచిక తరువాయి)

కాని మరునాడు చిదానందం టేబుల్ మీద మెమో ఉంది.

లబలబలాడుతూ అవతారం గదిలోకి వెళ్లి వాపోయాడు చిదానందం.

"ఏముందిలే చిదానందం! ఆఫీసు మిథ్య, మెమో మిథ్య. ఈ మాయా ప్రపంచంలో ఏది శాశ్వతం? ఈ మెమో గురించి అంత వర్రీ ఎందు కవుతావు? బ్రహ్మ సత్యం" అని చెప్పి పంపించేశాడు ఆఫీసరు అవతారం.

దాంతో చిదానందానికి ఆఫీసులో కూడా కష్టాలు మొదలయ్యాయి.

ఇంతలో-ఓ రోజు ప్రవల్లిక జెండా ఎత్తేసింది. తన ప్రియుడు హరనాథరెడ్డితో తిరుపతికి పారిపోయి పెళ్లి చేసుకుంది.

ఉత్తరం ద్వారా ఈ సంగతులు తెలుసుకుని చిదానందం హతాశుడయ్యాడు. శారద పరిస్థితి చెప్పనక్కరలేదు.

అతికష్టం మీద ప్రవల్లిక ఇంటి అడ్రసు కనుక్కుని వెళ్లాడు.

"నాన్నా! మమ్మల్ని ఆశీర్వదించు నాన్నా!" అంటూ ప్రవల్లిక అతని కాళ్ల మీద పడింది.

"ఒసేయ్, అయిందేదో అయిపోయింది. ఇంక మనింటికి వచ్చేయి" ఆమె చేతులు పట్టుకుని చెప్పాడు.

"అంటే నాన్నా, మా పెళ్లిని పెద్ద మనసుతో ఆమోదిస్తున్నారు కదూ?" అనుమాననివృత్తి కోసం అడిగింది.

"ఛీ! ఛీ! అది పెళ్లి కాదు, బొమ్మలాట! వాడు కట్టిన తాళిని వాడి మొహాన విసిరేసి రా! ఇది పీడకలగా మరిచిపో!" చిదానందం చెప్పాడు.

"నాన్నా! ఓ తండ్రి అయి ఉండి ఇలా మాట్లాడతారా? కూతురు కాపురం చేతులారా చెడగొడతారా?" ప్రవల్లిక ఆశ్చర్యపోయి అడిగింది.

"మామగారూ, పెద్దవాళ్లు మీరు మాట్లాడవలసిన మాటలా యివి?" హరనాథరెడ్డి బాధగా అడిగాడు.

"షటప్, యూ రాస్కెల్! నువ్వు మాట్లాడకు. నీ మీద పోలీసు కంప్లెయింటు ఇస్తాను. మా అమ్మాయికి మందు పెట్టి అమాయకురాలిని బుట్టలో వేసుకుంటావా? ఇంతకు ఇంత అనుభవిస్తావు! జాగ్రత్త!" చిదానందం ఆవేశంగా శివతాండవం చేశాడు, కాసేపు.

హరనాథరెడ్డికి కోపం వచ్చింది. ఆవేశంగా మీదకు పోయాడు. ప్రవల్లిక అడ్డుపడి, దండం పెట్టింది, ఏమీ చెయ్యొద్దని.

"చూడు, మీ అమ్మాయి మొహం చూసి వదిలి పెడుతున్నాను ఇంకోసారి గుమ్మం తొక్కొద్దు! మర్యాదగా ఉండదు" హెచ్చరించాడు రెడ్డి.

"ఏమ్మా, ప్రవల్లికా! నువ్వు అలా నిలబడ్డావేమ్మా? మీ అమ్మ తిండి తిప్పలు లేకుండా మంచాన పడి ఉంది. నువ్వు రాకపోతే చచ్చిపోతుంది. ఒక్కసారి రామ్మా మనింటికి!" ప్రాథేయపూర్వకంగా అడిగాడు.

"నాన్నా! అది మనిల్లు ఎలా అవుతుంది? అది మీ ఇల్లు. ఆడపిల్లకు పెండ్లి కాగానే అది పరాయి ఇల్లు అవుతుంది. మెట్టినిల్లే తనిల్లవుతుంది అని నువ్వు చెప్పావుగా నాన్నా?" ప్రవల్లిక చెప్పింది.

"అది సాంప్రదాయికంగా పెండ్లి చేసి పంపితే. నీలాగా లేచిపోయి గోప్యంగా గుళ్లో పెళ్లి చేసుకుంటే కాదమ్మా! నువ్వు వయసు వేడిలో

తొందరపడ్డావు. వీడు నిన్ను వాడుకుని వదిలేస్తాడు. అప్పుడు నీకు దిక్కెవ్వరమ్మా? ఏమ్మా! ఈ తండ్రి నీకు పెండ్లి చెయ్యలేడనుకున్నావా?" ఏడ్చాడు చిదానందం.

ప్రవల్లిక కొంత కరిగిపోయింది. "నాన్నా! వస్తాను కాని, ఆయన్ని ఏమీ అనకూడదు. ఇద్దర్నీ ఆశీర్వదించి పంపండి చాలు" అని బతిమలాడింది.

"ఛీ! ఛీ! వీడి మొహం చూస్తేనే పంచమహాపాతకాలు పుడతాయి. కులం తక్కువవాణ్ణి ఎలా చేసుకున్నావమ్మా? మీ ఇద్దర్నీ చూస్తే మీ అమ్మ గుండెపగిలి చచ్చిపోతుంది. నువ్వొక్కదానివే రా!" చిదానందం చెప్పాడు.

"ఏం హరనాథ్, వెళ్లమంటావా?" అడిగింది ప్రవల్లిక.

"ప్రవల్లికా! ఈ ముసిలాళ్ల సంగతి నీకు తెలీదు. పచ్చటి కాపురంలో చిచ్చుపెడతారు. నిన్నేమైనా చేస్తారు. వద్దు. పోతే ఇద్దరం పోదాం. లేదా వద్దు" హరనాథరెడ్డి చెప్పాడు.

"నీకేంరా అడ్డగాడిదా, తిని బలిసిపోతున్నావు! ఒక బాధ్యత లేదు. ఒక బరువు లేదు. రేపొద్దున నేను రిటైరైపోతే ఎవరు నిన్ను పోషిస్తారు? ఈ లోగా నీకు మంచి ఉద్యోగం రావాలి కదా! నీ క్వాలిఫి కేషన్ చూస్తే పిల్చి నీకు అటెండరు పోస్టు కూడా ఇవ్వరు. పది రూపా యలు బయట సంపాదించు, తెలుస్తుంది రూపాయి విలువ!" అవకాశం దొరకపుచ్చుకుని క్లాసు పీకాడు, చిదానందం.

"సారీ నాన్నా! మీ మనసు మారింతర్వాత వస్తాం. వెళ్లండి" చెప్పింది.

"ఒసే, ఇరవై సంవత్సరాలు పెంచిన ప్రేమ కంటే ఓ రెండు నెల్ల కామం నీకు ఎక్కువైందిటే? పురుగులు పడి ఛస్తావే! తల్లిదండ్రుల్ని ఏడ్పించినవాళ్లు ఎవరూ బాగు పడరు! సర్వనాశనమై పోతావు!" అంటూ శాపనార్థాలు పెట్టి వచ్చేశాడు.

ఆ షాక్‌తో శారదకు మునుపటి ఆరోగ్యం చేకూరలేదు. చిదానందానికీ, మునుపటి ఆనందం, భక్తి కలగడం లేదు.

గోరుచుట్టు పైన రోకటి పోటులాగా ప్రసన్నకుమార్‌కు ఎమ్‌సెట్‌లో ఈ సారి ర్యాంకు రాలేదు. ప్రముఖమైన కాలేజీల్లో కాదు గదా, పరిసర ప్రాంతాల్లో అనుకున్న సబ్జెక్టులో సీటు దొరకడం గగనకుసుమంగా మారింది.

"ఒరేయ్ బడుద్ధాయ్, ఏం చేద్దామనుకుంటున్నావు?" అడిగాడు ఓ రోజు.

"మళ్లీ లాంగ్ టర్మ్ కోచింగ్‌లో చేరతాను."

"ఇప్పటికే ఒక సంవత్సరం పోయింది. నాకు ఓపిక లేదు!" చెప్పేశాడు చిదానందం చిరాగ్గా.

"సరే! నన్ను క్రికెట్ మీద కాన్సంట్రేట్ చేయనివ్వండి. మీరు చదువు చదువు అని పట్టుపట్టకుండా ఉంటే, ఈ లైన్‌లో నేను బాగా రాణిస్తాను."

"ఉట్టికెగరలేనమ్మ స్వర్గాని కెగిరిందని, కాలేజీలో సీటు తెచ్చుకోలేక పోయావు, క్రికెట్‌లో ఎలా పైకొస్తావు?" చిదానందం అడ్డు ప్రశ్న.

"దానికీ, దీనికీ సంబంధం ఏంటి? అది బలవంతాన చదివేది. ఇది ఇష్టపడి ఆడేది. కష్టపడి చదివే ఇష్టం లేని చదువు తలకెక్కదు. నా ఆటలో నా అదృష్టాన్ని పరీక్షించుకోనివ్వండి" ప్రసన్నకుమార్ చెప్పాడు.

"నీకేంరా అడ్డగాడిదా, తిని బలిసిపోతున్నావు! ఒక బాధ్యత లేదు. ఒక బరువు లేదు. రేపొద్దున నేను రిటైరైపోతే ఎవరు నిన్ను పోషిస్తారు? ఈ లోగా నీకు మంచి ఉద్యోగం రావాలి కదా! నీ క్వాలిఫికేషన్ చూస్తే పిల్చి నీకు అటెండరు పోస్టు కూడా ఇవ్వరు. పది రూపాయలు బయట సంపాదించు, తెలుస్తుంది రూపాయి విలువ!" అవకాశం దొరకపుచ్చుకుని క్లాసు పీకాడు, చిదానందం.

అంతా విని ప్రసన్నకుమార్ ఓ మాట అన్నాడు. "నీకు బరువైతే అక్కా-బావా పోషిస్తారులే, నువ్వేం బాధపడకు!"

ఆ మాటకు షాక్ తిన్నాడు చిదానందం. చిత్తరువులా నిలబడిపోయాడు.

"నా మీద మీరు ఎంత ఖర్చు పెట్టిందీ, పద్దు రాసిపెట్టండి. నేను ప్రయోజకుడినైన తరువాత అణాపైసలతో సహా మీ బాకీ తీర్చేస్తాను" చెప్పి బ్యాట్ పట్టుకుని వెళ్లిపోయాడు ప్రసన్నకుమార్, అప్రసన్నంగా.

"అయ్యో! నాకు చావు కూడా రావడం లేదు. ఇవన్నీ బ్రతికుండగానే చూడాల్సివస్తున్నది" శారద బాధపడింది. వలవల విలపించింది.

అప్పటినుంచి చిదానందానికి జీవితం నరకప్రాయమైంది. ఎప్పుడూ ఒకటే ఆలోచన! ఆఫీసులో కూడా సరిగా పనులు చేయలేక పోతున్నాడు. ఇంటికొస్తే భార్య అనారోగ్యం, కొడుకు ఆట పిచ్చి. బయటికిపోతే కుటుంబం పరువు గురించి గుసగుసలు. తోటి కులస్థులలో తలవంపులు!2

ఆర్థికపరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నది.

000

కొంత కాలం తర్వాత...

ఆ రోజు శాస్త్రులుగారు కర్నూలుకు వేంచేస్తున్నట్లు పేపర్లో చూశాడు. చిదానందానికి అంతకు ముందు ఆయనతో సంభాషణ, ఉపన్యాసం గుర్తుకొచ్చి బాధ పడ్డాడు. కాని ఇంట్లో కూర్చుని ఏడ్వడం కంటే, అలా పురాణకాలక్షేపం కోసం వెళ్లితే రిలీఫ్‌గా ఉంటుందని బయలుదేరి వెళ్లాడు.

వేదాంతం గురించి ఉపన్యసించారు శాస్త్రులుగారు. "సుఖస్వరూపుడవు, ఆనందస్వభావుడవు అయిన నీకు, దుఃఖం ఎక్కడ నుంచి వస్తున్నది? నీ స్వభావం ఆనందం నీకు స్వరూపం ఆనందం. ఎందుకు దుఃఖిస్తున్నావు? జీవితంలో ఏం పోగొట్టుకున్నావని బాధ పడుతున్నావు?" అంటూ అందరినీ ఉద్దేశించి, చాలా చాలా మంచి విషయాలు చెప్పుకొచ్చారు.

అవి వింటున్నంతసేపూ చిదానందానికి బాగుంది కాని, ఆయన ఉపన్యాసం అయిపోగానే, తన కష్టాలు గుర్తుకొచ్చాయి. అందరూ వెళ్లిపోయేదాకా ఉండిపోయి, శాస్త్రులుగార్ని ఏకాంతంగా కలుసుకున్నాడు.

"స్వామీ! మీరు చెప్పినట్లు దుఃఖం జయించడం అంత సులభం కాదూ మన కళ్ల ఎదుట ఎన్నో చేదు సంఘటనలు జరుగుతూ ఉంటే మనం ఎలా ఆనందంగా ఉండగలం?" చిదానందం ప్రశ్న.

"నువ్వు స్థితప్రజ్ఞుడవు కావాలి. నీ దుఃఖం అర్జునుడి కంటే గొప్పదా? తాతలు-తండ్రులు-గురువులు ఎదురుగా నిల్చుని పోరాడుతున్నారు. అయినా అతను దుఃఖించలేదే! తన కర్తవ్యం నెరవేర్చాడు" శాస్త్రులు చెప్పారు

"నిజమే, అతను గొప్పవాడు. అందరూ ఆ స్థాయికి ఎదగలేరు కదా. వారికి దుఃఖం తప్పదు కదా. అయినా మీకు నాలాంటి అనుభవాలు జరిగి ఉంటే ఇలా మాట్లాడి వుండేవారు కాదు. సన్యాసులకు, సంసారుల కష్టాలు ఏం తెలుస్తాయి లెండి!" అని నిష్ఠూరంగా పలికాడు.

"చిదానందం! నీ కోసం అయిదు నిమిషాలు కేటాయిస్తాను. ఓ

సమస్యలు చెప్పు" అన్నారు శాస్త్రులుగారు.

చిదానందం జరిగిన సంగతులన్నీ పూసగుచ్చినట్లు చెప్పాడు.

"చూడు చిదానందం! నువ్వు మాయలో ఉన్నావు. అందరూ నీ మాట వినాలి అని ఆలోచిస్తున్నావు. ఎందుకు వినాలి? వాళ్లు నీకే మవుతారు?"

"అయ్యో! వాళ్లు నా కన్నబిడ్డలు."

"వారి కాయాలు కనడానికి నువ్వు కారణమాత్రుడివే! వారి అదృష్టాన్ని నువ్వు కన్నావా? నువ్వు పెంచా వని వారు పెరిగారా? అలా పెరిగేటట్లయితే కోటీశ్వరుల ఇంట్లో పెరిగే పిల్లలు కూడా చనిపోతు న్నారే! పెళ్లి చేసే వాడివి నువ్వా? అలా అయితే శాస్త్ర బద్ధంగా, సంప్ర దాయం ప్రకారం జరిగిన పెళ్లిళ్లు కొన్ని విఫల మై పోతున్నాయే?"


"నిజమే! కాని వారి భవిష్యత్తు పాడైపోయిందని నా ఆవేదన!"

"ఎండమావులలో నీ దాహం ఎంత తీరుతుందో, విషయ వాంఛలతోనూ అంతే తీరుతుంది. కోరికలు అనంతం. ఒక కోరిక పూర్తి కాగానే ఇంకో కోరిక పుట్టుకొస్తుంది. విషయానందం దుఃఖాన్ని మాత్రమే మిగులుస్తుంది. కాని పరమాత్మ పైన మనసు నిలిపితే వచ్చే పరమానందం శాశ్వతం. అది అలవరచుకో!" శాస్త్రులుగారు చెప్పారు.

"జరగాల్సింది జరక్కమానదు. దాని గురించి నువ్వు ఆరోగ్యం పాడు చేసుకోవడం, చింతించడం మూర్ఖత్వం. అంత కంటే దేవుని మీద ధ్యాస పెట్టి ఉంటే పుణ్యం పురుషార్థం వస్తాయి" చెప్పారు శాస్త్రులు.

"ఇన్ని కష్టాలుంటే మనసు ఎలా నిలుస్తుంది స్వామీ? మీ కంటే ఏ సమస్యలూ లేవు. మీరు ఎన్ని పురాణాలైనా చెబు తారు" తీసి పారేశాడు నిష్ఠురంగా.

"చిదానందం! నువ్వు నాతో పోలిస్తే చాలా అదృష్టవం తుడివి. మీ అమ్మాయి కేవలం కులం కానివాణ్ని చేసుకుంది. మా అమ్మాయి మతం కూడా కానివాణ్ని చేసుకుంది. నేను పరమనిష్ఠాగరిష్ఠుణ్ని. అది నా మతాన్నీ, కులాన్నీ నాశనం చేసింది. మా అబ్బాయి దొంగ తనం చేసి జైలు పాలయ్యాడు. ఈ బాధలు పడలేక నా భార్య గుండె నొప్పితో చనిపోయింది! మరి నీ కష్టం ఎక్కువా, నాదా?" శాస్త్రులుగారు అడిగారు.



చిదానందం నివ్వెరపోయాడు.

"నీది కానిదాన్ని నీది అనుకుంటేనే నీకు దుఃఖం వస్తుంది. ప్రపంచం అంటే పంచేంద్రియాలకు ప్రముఖంగా కనిపించేది. సత్య మన్నది మూడు అవస్థల్లో, మూడు కాలాల్లో ఉండాలి. నీ దుఃఖం జాగ్రదావస్థలో ఉంటుంది కాని, గాఢనిద్రలో ఉండదు. కాబట్టి నిజం కాదు. గాఢనిద్రలో ఉన్నప్పుడు పులి కల్లోకొచ్చి మింగబోతే భయ పడతావా లేదా? నిద్ర లేచింతర్వాత మన భయానికి మనమే నవ్వు కుంటాం. ఇది కూడా అంతే. ఈ మాయాప్రపంచంలో మనది కాని కష్టాన్ని మనదనుకొని భ్రమపడి, బాధలు పడుతున్నాం" వివరించారు శాస్త్రులు

"అంతేనంటారా స్వామీ?"

"ఆ! మనసు బహిర్గతం చేసుకుంటే బాధలు-మనసు అంతర్గతం చేసుకుంటే ఆనందం కలుగుతాయి. మనం వచ్చేప్పుడు ఏం తెచ్చాం, వెళ్లేప్పుడు ఏం తీసుకుపోతున్నాం? ఈ రోజు నువ్వు సంపాదించిన సంపద నీదా, నీ వెంట వస్తుందా? నా పిల్లలు-నాభార్య అనుకుంటున్నావు, వాళ్లు నీకు తోడుగా ఎంత దాకా వస్తారు? మహా అయితే కాటి దాకా-ఆ పైన ప్రయాణం నువ్వు ఒంటరిగా చెయ్యాలి. ఆ ప్రయాణంలో నీకు భగవంతుడే తోడు!" శాస్త్రులుగారు బోధించారు.

"అయితే నేను విచారపడనక్కర లేదంటారా?" చిదానందం అడిగాడు.

"ఒక నటుడు విషాదపాత్ర నటిస్తూ ఉంటే, ఆ విషాదం ఆ నాటకం ముగిసింతర్వాత అతని వెంట వస్తుందా? ప్రపంచమనే నాటక రంగంలో మనమందరం పాత్రధారులం మాత్రమే. ఈ మాత్రం దానికి, ఆనందమయ జీవితాన్ని దుఃఖమయం చేసుకోవడం అనవసరం!" శాస్త్రులుగారు చెప్పారు.

"అస్సలు నాకు ఆనందం ఎక్కడా కనిపించడం లేదు స్వామీ. యౌవనంలో ఉన్నప్పుడు, కొన్నాళ్లు ఆనందించాను కాని ఇప్పుడు..."

"ఎండమావులలో నీ దాహం ఎంత తీరుతుందో, విషయవాంఛల తోనూ అంతే తీరుతుంది. కోరికలు అనంతం. ఒక కోరిక పూర్తి కాగానే ఇంకో కోరిక పుట్టుకొస్తుంది. విషయానందం దుఃఖాన్ని మాత్రమే మిగులుస్తుంది. కాని పరమాత్మ పైన మనసు నిలిపితే వచ్చే పరమానందం శాశ్వతం. అది అలవరచుకో!" శాస్త్రులుగారు చెప్పారు.

"కాని అది అంత సులభమా స్వామీ?" చిదానందం ప్రశ్న.

"కాదు కాబట్టే అభ్యాసం-వైరాగ్యం చేత ధ్యానాన్ని నిలుపుకోచ్చు. అనవసరంగా ఎక్కువ ఆహారం తీసుకోవద్దు. ఎక్కువ ఆలోచనలు చేయవద్దు. ఎక్కువ మాట్లాడవద్దు. అన్నీ సర్దు కుంటాయి. మనసు కోతి లాంటిది. అసలే కోతి, ఆ పై కల్లు తాగింది, ఆపై ముల్లు గుచ్చు కుంది-లాగా చంచలమైన మనసు విషయ వాంఛలలో గంతు లేసి, ఆనందం ఆనందం అని అర్రులు చాచి, విషయభోగాలలో చిక్కు కొని రోగాల పాలవుతున్నది. అందు కని, బుద్ధితో మనసును అదుపులో పెట్టుకుంటే, కొన్ని దినాలకు అన్నీ అదుపులోకి వస్తాయి. చిత్త వృత్తులను నిరోధించడమే యోగం. యోగం సిద్ధిస్తే యోగివవుతావు. నిరోధించలేకపోతే రోగివవుతావు! జన్మజన్మల దుఃఖం అనుభవిస్తావు! కాబట్టి సుఖపడాలంటే మనసును మాయం చేసుకో!"

చిదానందం శాస్త్రులుగారి ప్రవచనానికి ఆనందంతో పొంగి పోయాడు. అతని మార్గం సుగమం అయింది. ●